PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 03-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 123 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


## కేరళలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య

# ఫిక్స్డ్ మ్యాచ్



### త్వరలో వారి ఆటలకు ముగింపు పలుకుదాం

- తిరువనంతపురం కొత్త మేయర్ వీ.వి. రాజేశ్కు అభినందనలు - వికసిత తిరువనంతపురంపై ప్రజల విశ్వాసమే బీజేపీ విజయానికి కారణం ఎల్డీఎఫ్, యూడీఎఫ్ పాలనపై అవినీతి ఆరోపణలు - సామాజిక మాధ్యమంలో ప్రధాని మోడీ

తిరువనంతపురం కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. కేరళలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఫిక్స్డ్ మ్యాచ్ నడుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆ మ్యాచ్కు త్వరలో తెరపడనుందని తెలిపారు.

ఈ మేరకు తిరువనంతపురం కార్పొరేషన్ మేయర్ వీ.వి. రాజేశ్కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘనవిజయం సాధించిన వేళ, తిరువనంతపురం కార్పొరేషన్ కొత్త మేయర్గా ఎన్నికైన రాజేశ్కు అభినందన లేఖ పంపారు మోదీ.

## ఏఐతో గొప్ప అవకాశాలు

- స్కిల్ ది నేషన్ ఏఐ ఛాలెంజు
- ప్రారంభించిన ముర్ము ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్, స్కిల్ సెంటర్ వర్చువల్గా ప్రారంభించిన రాష్ట్రపతి



భారత భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయపడ్డారు.



## భారత్-పాక్ అణు వివరాల మార్పిడి

- పాక్ జైళ్లలో ఎంతమంది భారతీయులున్నారంటే?
- 35ఏళ్ల సంప్రదాయాన్ని కొనసాగించిన దౌత్యవేత్తలు 167 మంది భారతీయ మత్స్యకారులు, పౌరులను వెంటనే విడుదల చేయాలని భారత్ డిమాండ్

## 2025 ఒక 'దోపిడీ నామ సంవత్సరం'

బీజేపీ 11 ఏళ్ల పాలనపై ఖర్గే ఆగ్రహం! 2025 సంవత్సరం ముగుస్తున్న వేళ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు



పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్ల-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. "పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా?

## ఆర్టీసీ కళా భవన్లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2026

సడక్ సురక్ష - జీవన్ రక్ష

- ప్రారంభోత్సవ వేడుక, ప్రమాద రహిత డ్రైవర్లకు పురస్కారాల ప్రదానోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




30 సంవత్సరాలకు పైగా డ్రైవింగ్ చేస్తూ ఒక్క ప్రమాదం కూడా చేయని 18 మంది డ్రైవర్లకు ప్రమాద రహిత డ్రైవర్లకు పురస్కారాల ప్రధానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఈడి లు అధికారులు ఈ సందరరేగా మంత్రి పొన్నం ప్రభాకర్. మాట్లాడారు

## 850మందితో సూర్య నమస్కారాలు



వినూత్నంగా న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ మహారాష్ట్ర నందుర్బార్ లోని ప్రాఫ్ హైస్కూల్లో న్యూ ఇయర్ వేడుకలు - 20 సంవత్సరాలుగా ఆ పాఠశాలలో ఇదే అనవాయితీ

### గవర్నరు సీఎం నూతన సంవత్సర

## శుభాకాంక్షలు




ఈ ఏడాది తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ముందుకు - కొత్త సంవత్సరం వైద్యఆరోగ్య రంగంలో శుభ పరిణామం సీఎం రేవంత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జర్మనీలో తెలుగు విద్యార్థి మృతి

జర్మనీలో తెలుగు విద్యార్థి మృతిచెందాడు. తెలంగాణలోని జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హృతిక్రెడ్డి.. ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లాడు. అక్కడ అతడు ఉంటున్న అపార్ట్మెంట్లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో భవనం నుంచి కిందికి దూకేయడంతో హృతిక్రెడ్డి తలకు తీవ్ర గాయమైంది. ఈ క్రమంలో పరిస్థితి విషమించి మృతిచెందినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## జీ.ఓ 252పై త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జర్నలిస్టులను విభజించి పాలించాలనే ఆలోచనతో, అక్రెడిటేషన్లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన నేతలతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కొత్త జీ.ఓ పై అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.



# గవర్నర్ కు సీఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఈ ఏడాది తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ముందుకు

## కొత్త సంవత్సరం వైద్యఆరోగ్య రంగంలో శుభ పరిణామం: మంత్రి దామోదర రాజనర్సింహ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ ని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పుష్పగుచ్ఛ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులతో పాటు మహిళలు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని పేర్కొన్నారు. 2026 లక్ష్యం ఇదే అన్న సీఎం రేవంత్ కొత్త ఏడాదిలో ప్రతి కుటుంబం ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. 2026 సంవత్సరంలో అభివ ృద్ధి ప్రజా సంక్షేమంలో తెలంగాణ వేగవంతమైన పురోగతిని సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. . తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన ఈ సంవత్సరం తమ లక్ష్యం ఇదేనని స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం వైద్యఆరోగ్య రంగంలో శుభ పరిణామం: మంత్రి దామోదర రాజనర్సింహ కొత్త సంవత్సరంలో 4 కొత్త మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులతోపాటు క్యాన్సర్ వంటి వాటికి సైతం పేదలకు పైసా ఖర్చు లేకుండా ఈ ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందిస్తామన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య, ఆరోగ్యశాఖ బలోపేతంపై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.



వైద్య ఆరోగ్య రంగానికి ఈ ఏడాది మరింత ప్రాధాన్యత

2026లో అసంక్రమిక వ్యాధుల నివారణ, చికిత్స, పాలియేటివ్ కేర్పై మరింత ద ృష్టి సారిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారికి అత్యవసర సేవలందించడానికి ఈ ఏడాదిలో వందకుపైగా క్రిటికల్ కేర్ బ్లాక్స్, ట్రామా కేర్ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు నూతన సంవత్సరం 2026 సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమ ృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివ ృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే లక్ష్యాలతో మరింత వేగంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా కల్పించే విధానాలతో తెలంగాణను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నూతన సంవత్సరం ప్రజల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సంవత్సరంగా నిలవాలని, ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ఆర్టీసీ కళా భవన్లో

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు – 2026

, 30 సంవత్సరాలకు పైగా డ్రైవింగ్ చేస్తూ ఒక్క ప్రమాదం కూడా చేయని 18 మంది డ్రైవర్లకు ప్రమాద రహిత డ్రైవర్లకు పురస్కారాలు ప్రధానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఈడి లు అధికారులుఈ సందరగా మంత్రి పొన్నం ప్రభాకర్. మాట్లాడారు అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు – 2026 ప్రారంభించుకున్నాం గతంలో వారోత్సవాలు ఉండేవి.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రాముఖ్యత గా తీసుకొని నెల రోజుల పాటు రోడ్డు భద్రత పై అవగాహన చేయాలని కార్యక్రమాన్ని తీసుకుంది.. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమం రవాణా శాఖ, ఆర్టీసీ మాత్రమే కాదు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా కలెక్టర్ కు, పోలీస్ అధికారులు, విద్యా శాఖ, ఆర్ అండ్ బి అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో కార్యక్రమం నడుస్తుంది రవాణా శాఖ విద్యార్థులకు ఒక అప్లికేషన్ ఇస్తుంది. విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గర రోడ్డు నిబంధనలు పాటిస్తాం.. అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయమని వారి సంతకంతో అఫిడవిట్ తీసుకొని ప్రభుత్వానికి తీసుకుంటున్నాం.. రోడ్డు భద్రత పై పిల్లలకు అవగాహన కల్పిస్తున్నాం రవాణా శాఖ అధికారులు 1000 ఉంటే రాష్ట్రంలో కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయి.. అందుకే ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాలి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలు జీవితాంతం బాధ పడుతున్నాయి.. ప్రమాదాలను తగ్గించడానికి ఇతరులకు ఆర్టీసీ ఆదర్శంగా ఉండాలి 20 వేల డ్రైవర్లు, 10 వేల బస్సులు 60 లక్షల ప్రయాణికులు, 39 లక్షల కిలోమీటర్లు ఆర్టీసీ మన లైఫ్ లైన్.. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటాం.. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ఉద్యోగుల సంక్షేమం,ప్రయాణికుల సౌకర్యం మన లక్ష్యం. 260 కోట్ల మంది ప్రయాణికులు ఉచితంగా ప్రయాణం చేశారు 8800 కోట్ల రూపాయలు

సడక్ సురక్ష – జీవన్ రక్ష ప్రారంభోత్సవ వేడుక, ప్రమాద రహిత డ్రైవర్లకు పురస్కారాల ప్రదానోత్సవం ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

ఆదా మనకు ఆదాయం. ఆర్టీసీ మూసేస్తామని పరిస్థితి నుండి అన్ని డిపో లకు లాభాల్లోకి వస్తున్నాయి కోటి కిలోమీటర్లకు ఒక ప్రమాదం జరుగుతుంది. ఆర్టీసీ ప్రమాదాలను జీరో స్థాయికి తగ్గించాలి. చలెగ బస్ క పయ్య హర్ గావ్ కి చలేగ బస్ క పయ్య ఇప్పుడు నగరంలో 326 రూట్లలో కొత్తగా ఆర్టీసీ బస్సులు నడుపుతుంది. గ్రామాల్లో కూడా ఎక్కడెక్కడ బస్సులు అవసరం ఉన్నాయో మీరు రిప్రెజెంటేషన్ ఇవ్వండి.. అక్కడికి బస్సులు నడిపిస్తుంది. ఆర్టీసీ రాష్ట్రంలోని నలుమూలల బస్సులు నడిపిస్తాం రోడ్ సేఫ్టీ మన జీవితంలో అంతరాగం కావాలి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాదాలు జరగకుండా ఉండాలని ఈ కార్యక్రమం తీసుకున్నాం. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబాలు,శాశ్వత వికలాంగులు అయిన కుటుంబాలు దుర్భరంగా ఉన్నాయి. వెహికిల్ ఫిట్నెస్ ఉండాల్సిందే.. ఫిట్నెస్ ఉంటేనే బస్సులు రోడ్డెక్కించాలి. రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు అవగాహన కల్పించాలి.. ఆర్టీసీ అగ్రభాగాన నిలబడి ప్రధాన పాత్ర పోషించాలి. ఆర్టీసీ కుటుంబాలు అంత 2026 లో పాత బకాయిలు అన్ని పోయి మనం ముందుకు పోవాలి



మరింత శ్రమ పడదాం.. బంగారు భవిషత్ ఉండాలి. తెలంగాణ రవాణా శాఖ తీసుకున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలు మన పాత్ర ఉండాలి. వికాస్ రాజ్, స్పెషల్ సీఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు. రోడ్ సేఫ్టీ మంత్ ప్రారంభం సందరరేగా ఆర్టీసీ రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆర్టీసీ లో 30 సంవత్సరాలుగా బస్సు నడుపుతున్న వారు ఒక్క ప్రమాదం కూడా చేయలేదు వారికి అభినందనలు ఆర్టీసీ లో జీరో ప్రమాదాలకు తేవాలి నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ఆర్టీసీ డిపో లో డ్రైవర్లకు డ్రంక్ టెస్టులు చేస్తున్నారు.. వారికి వైద్య పరీక్షలు చేస్తున్నారు. బస్సులు కండిషన్ మెయింటైన్ చేయడం.. విజన్ డాక్యుమెంట్ 2047 ప్రకారం పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ పెంచాలి. ఇపుడు 27 శాతం ఉన్న దానిని 70 శాతానికి పెంచాలి. ఆర్టీసీ ఎండీ ఆనాగిరెడ్డిఆ

అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు ఈరోజు తెలంగాణ ఆర్టీసీ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం ప్రారంభిస్తుంది. జనవరి 1 రోడ్ సేఫ్టీ మంత్ ఈరోజే ప్రారంభించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సంకల్పం తీసుకున్నారు. ఆర్టీసీ ప్రతి రోజు 10 వేల బస్సులు నడుపుతుంది.. 60 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంది. 39 వేల మంది ఆర్టీసీ,6 వేల మంది తాత్కాలిక సిబ్బంది పని చేస్తున్నారు.. ప్రతి సంవత్సరం 600 ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రమాదాలు తగ్గించడానికి ప్రతి డిపో లో డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం బ్రీత్ అనలైజర్ టెస్టులు చేయడం జరుగుతుంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కుటుంబాలు శాశ్వత వికలాంగులు అయిన వారి కుటుంబాలు జీవితాంతం ఇబ్బందులు పడుతున్నాయి ప్రతి సంవత్సరం 80 కోట్లు ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుంది.. ప్రమాదాలు డిపో స్థాయిలోని పరిష్కారం చేస్తున్నాం.. ఆర్టీసీ ప్రమాదాలు జీరో స్థాయికి తీసుకొస్తాం.. రోడ్డు భద్రతా మనకి జీవ నాడి ర్టీసీ లో లక్ష కిలోమీటర్లకు 0.07 శాతం మాత్రమే ప్రమాదాలు జరుగుతున్నాయి దేశంలోనే తక్కువ ప్రమాదాలు జరుగుతున్న సంస్థ. డ్రైవింగ్ మెళుకువలు జాగ్రత్త గా నేర్చుకోవడం, బస్ ప్రారంభం అయ్యే ముందు బ్రీత్ టెస్ట్ చేస్తున్నాం. కొంత టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తున్నాం.. ఫాగ్ ఉన్న సమయంలో, వర్షం కురుస్తున్న సమయంలో సిములేటర్ ద్వారా చేస్తాం.. ప్రతి జోన్ కి రెండు సెమిలేటర్స్ వస్తున్నాయి ప్రతి డిపోలో డ్రైవర్లకు రెస్ట్ తీసుకోవడానికి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ సంవత్సరం జీరో ప్రమాదాలు లక్ష్యంగా

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన బీమాకోరేగావ్

## ఆయన సూర్తేతో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తాం– దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి క ృష? స్వరూప్

దళిత బహుజన జీవితాలకు వెలుగు ఇచ్చిన బీమా కోరేగావ్ మహర్ రేజిమెంట్ సౌర్య తిరుగుబాటును సూర్తి గా తీసుకొని రాజ్యాధికారం సాధన కోసం సమయత్తం కావాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి క ృష? స్వరూప్ పిలిపు ఇచ్చారు జనవరి 1బీమా కోరేగావ్ మహర్ రేజిమెంట్ సౌర్య దివస్ సందరరేగా నేడు ట్యాంక్ బండ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర దళిత బహుజన పార్టీ, ఆధ్వర్యంలో విజయ్ దివాస్ ప్రదర్శనలో పాల్గొన్నరు, తొలుత డా. అంబేద్కర్ విగ్రనికి, మహర్ సైనికులు అమరవీరుల స్థూపానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. వర? కుల అణిచివేత అంతక పిస్వా వైదిక బ్రాహ్మణ రాజ్యం సైనమును మహారాష్ట్ర లోని కేవలం 500 మహర్ సైనికులు 28000 వేల మంది పిస్వా సైన్యని చిత్తుగా ఓడించి దళిత బహుజనులకు స్వేఛ, సమానత్వంను అందించిన మహర్ రీజ్మెంట్ ను నేడు దళిత బహుజన సమాజం ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. భారతదేశం లోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ఛతిష్ గడ్ పూణే ప్రాతం లోని బీమా నది పూణే కేంద్రంగా విస్తరించిన వైదిక పిస్వా బ్రాహ్మణ మనువాదుల రాజ్యం పై దళిత బహుజన సమాజం చేసిన తొలి తిరుగుబాటు విజయం అన్నారు, మహర్ రీజ్మెంట్ సౌర్య విజయ్ దివస్ సూర్తితో.. పిస్వా వారసులు అయినా నరేంద్ర మోడీ ఎన్డీఏ, ఆర్ఎస్ఎస్, మాఫియా సనాతన రాజ్యాని రాజకీయంగా డా. అంబే ద్కర్ ఆలోచన విధాన వెలుగులో రాజకీయంగా వొడిచడమే మహర్ రీజ్మెంట్ కు దళిత బహుజన జాతి ఇచ్చే నిజమైన గణమైన నివాళులు అని పిలుపిని చ్చారు. ఈ కార్యక్రమంలో ఐహెన్ఆర్సీ రాష్ట్ర లీగల్ కన్వీనర్ జి, విజకుమారి, మాల మహానాడు, తెల ంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జేఎన్ రావు, నక్క దేవేం దర్, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్, దళిత బహుజన పార్టీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, హై కోర్ట్ నాయవాదులు మద్దెల రాయప్ప, ఎం, నర్సింహాలు, విద్యార్థి నాయకులు చందు హేమత్ సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్లు,ఉద్యోగులు నా కుటుంబ సభ్యులతో సమానం

- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- ఈ కొత్త సంవత్సరంలో అన్ని హంగులతో కూడిన ఆడిటోరియం నిర్మిస్తాం
- ఫీల్డ్ లో ఉండే ఏ.ఈ లకు ల్యాప్ టాప్లు అందజేస్తాం
- ఆర్ అండ్ బి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

మన ఆర్ అండ్ బి అన్నారు. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏడాది మొదటి రోజే అన్ని సమగ్ర వివరాలతో కూడిన డైరీ ఆవిష్కరణ చేయడం మొదటి



రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లు, ఉద్యోగులు తనకు కుటుంబ సభ్యులతో సమానమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కొత్త ఏడాదిలో మొదటి రోజే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించుకున్న ఏకైక డిపార్ట్మెంట్ మన ఆర్ అండ్ బి అని,తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏడాది మొదటి రోజే అన్ని సమగ్ర వివరాలతో కూడిన డైరీ ఆవిష్కరణ చేయడం మొదటి సారనీ ఆర్ అండ్ బి అధికారులకు కితాబిచ్చారు. 2026 నూతన సంవత్సరం పురస్కరించుకుని గురువారం నాడు ఎర్రమంజిల్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని శాఖ ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. ఉద్యోగులతో కలిసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 2026 ఆర్ అండ్ బి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎంతో ఉపయోగకరమైన సాంకేతిక సమాచారం, శాఖా మార్గదర్శకాలు, దైనందిన విధుల నిర్వహణకు అవసరమైన వివరాలతో ఈ డైరీని రూపొందించినందుకు తెలంగాణ రోడ్లు, భవనాల ఇంజినీర్ల సంఘాన్ని హ ృదయపూర్వకంగా అభినందిస్తున్న అన్నారు. ఇది ఇంజినీర్లు మరియు ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తుందనీ, కొత్త ఏడాదిలో మొదటి రోజే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించుకున్న ఏకైక డిపార్ట్మెంట్

సారన్నారు. తనకు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఫ్యామిలీ లాగా అని గతంలో ఉన్న ఇబ్బందులు ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వస్తున్నామన్నాడు. మీ సమస్యలపై నన్ను ఎప్పుడు కలవాలన్న ప్రత్యేక అపాయింట్మెంట్లు తీసుకోవాల్సిన అవసరం లేదనీ భరోసానిచ్చారు. ఉద్యోగుల కోరిక మేరకు కొత్త సంవత్సరంలో అన్ని హంగులతో కూడిన ఆడిటోరియం నిర్మిస్తామని, ఫీల్డ్ లో ఉండే ఏ. ఈ లకు ల్యాప్ టాప్ లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే అన్ని రకాల ప్రమోషన్స్ ఇచ్చుకున్నాం.. మిగతా పెండింగ్ అంశాలు కూడా సిఎం రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామన్నారు.

రాష్ట్ర పురోగతిలో రోడ్లు భవనాలు శాఖ కీలక భూమిక పోషిస్తున్నదన్నారు. కాలేజీలు, టిమ్స్,నిమ్స్, ఉస్మానియా హాస్పిటల్స్, హైకోర్టు, జిల్లా కోర్టులు, కలెక్టరేట్లు తో పాటు 60వేల కోట్ల విలువైన రోడ్లు డబుల్ లేన్, ఫోర్ లేన్, 6లేన్ రోడ్లు ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నామని అన్నారు. హ్యామ్ రోడ్లు 11,399 కోట్లతో త్వరలో కొలిక్కి రానుందని ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడతా అన్నారు.

రానున్న రోజుల్లో రీజినల్ రింగ్ రోడ్డు కు సమాంతరంగా రూరల్ రోడ్లు డెవలప్మెంట్ చేయాలని తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వచ్చి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే ఇది సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృష్టికి తీసుకువెళ్లమన్నారు. గ్లోబల్ సమ్మిట్ వేదికగా చరిత్రలో ఎన్నడు లేని విధంగా మొదటి సారి ఆర్ అండ్ బి రోడ్ పాలసీని ఆవిష్కరించుకున్నామని తెలిపారు. శాఖ విజన్ కు నిదర్శనమన్నారు. మన్ననూరు శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, ఎన్నో గొప్ప కార్యక్రమాలతో ఆర్ అండ్ బి ముందుకు సాగుతోందనీ అన్నారు. రాష్ట్ర అభివ ృద్ధిలో అతిపెద్ద డిపార్ట్మెంట్

ఆర్ అండ్ బి అని కొనియాడారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తనకు ఉన్న పరిచయంతో 2ఏళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా 2వేల కోట్ల సిఆర్ఎఫ్ నిధులు తెచ్చామని చెప్పారు. నూతన ప్రాజెక్టులతో అభివ ృద్ధి పథాన సాగుదాం.. మీరు కష్టపడి పనిచేయండి.. మంచి పేరు తీసుకురండి అని ఉద్యోగులకు హితబోధ చేశారు.

మీకు ఏమి కావాలన్నా ముఖ్యమంత్రిని అడిగి ఒప్పించే బాధ్యత తీసుకుంటానని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నా హయాంలో రోడ్లు ? భవనాల శాఖలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతుల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించామని గుర్తు చేశారు. ఇక మరో ముఖ్యమైన విషయంగా, ఏపీ విభజనకు సంబంధించి ఇంకా పెండింగ్లో ఉన్న సీనియారిటీ సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని, ఆ సమస్యలు పరిష్కారమైన వెంటనే, సీనియారిటీ ప్రకారం అన్ని కేడర్లలో పదోన్నతులు మంజూరు చేయబడతాయన్నారు. అదే విధంగా, రోడ్లు ? భవనాల శాఖలో ఉన్న 265 ఖాళీ పోస్టులను కూడా అత్యంత త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివ ృద్ధి చెందుతోంది. ఈ అభివ ృద్ధిలో రోడ్లు మరియు భవనాల శాఖ పాత్ర అత్యంత కీలకమైనది. అందుకే మీరు అందరూ నిబద్ధత, నిజాయితీ, బాధ్యతతో పనిచేసి, నాణ్యమైన పనులు చేసి, 'రైజింగ్ తెలంగాణ" అభివ ృద్ధి చెందుతున్న తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రోడ్లు భవనాల ఇంజినీర్ల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సి లు మోహన్ నాయక్, జయ భారతి, సి. ఈ లు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రావు, బి. వి రావు, లింగారెడ్డి, వసంత్ నాయక్, నర్సింగ్ రావు, పలువురు ఎస్. ఈ లు, ఈ. ఈ లు ఇంజనీర్లు, ఆర్ అండ్ బి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్.. కార్యవర్గ సభ్యులు, ఆర్ అండ్ బి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు.

మేకార్తి దినపత్రిక జనవరి 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు చేర్యాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అయినటువంటి మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించడం జరిగింది. అనంతరం కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరిన కొమ్మూరి ప్రతాప రెడ్డి కి చేర్యాల పాత బస్టాండ్ వద్ద కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించడం జరిగింది అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినపాత బస్టాండ్ వద్ద కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించడం జరిగింది అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన కొమ్మూరి ప్రతాపరెడ్డి నా జన్మదినం సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన కార్యకర్తలకు పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నామని నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి పట్టుదలతో పని చేస్తానని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని వారు తెలియజేశారు. నాలుగు మండలాల ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు నూతన సర్పంచులు, నాలుగు మండలాల కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# దుబ్బాక రైతు వేదికలో రైతులకు యూరియా కార్డులు పంపిణీచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి.



మేకర్తి దినపత్రిక జనవరి.02సిద్దిపేట జిల్లా ఇంచార్జ్. పాపని స్వామి.
దుబ్బాక రైతు వేదికలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేసిన దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కార్డుల పంపిణి వల్ల యూరియా పంపిణి లో దళారుల నిర్మూలన మరియు పంట సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందుతుందని తెలిపారు. ఈ యూరియా కార్డులు అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో పంపిణి చేయుట జరుగుతుందని తెలిపారు. ఈ యూరియా కార్డులు తీసుకొని ఆధార్ కార్డు మరియు పట్టా దార్ పాస్ బుక్ లతో యూరియా విక్రయ కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్లు,వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు..

# నట్టల నివారణ మందుల పంపిణీ



మేకార్తి దినపత్రిక జనవరి 2 గంభీరావుపేట మండల రిపోర్టర్
జీవాలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం గొర్రెలు మేకల నట్టల నివారణ మందుల ను పశు వైద్యాధికారి రామోజీ దాస్ పంపిణీ చేశారు డాక్టర్ మాట్లాడుతూ జీవాలలోశరీరక బలహీనతతో పాటు ఆకలి మందగిస్తుంది నట్టల నివారణకై మందులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మరియు వార్డు సభ్యులు మంగ బాల్ రెడ్డి గ్రామ ప్రజలు శ్రావణ్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ రవి యాదవ్ చింతల అనిల్ దేవయ్య మోహన్ రెడ్డి పెద్దూరు దేవయ్య గొర్రెల పెంపక దారుడలు కొమ్ము దేవయ్య పోన్నమినేని మల్లేశం పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

## – బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ

మేకార్తి దినపత్రిక జనవరి 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
కొమురవెల్లి మండలం గౌరాయపల్లి గ్రామం నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తన స్వార్ధ ఆలోచలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకుపోయే ఆలోచనలతో కాకుండా తన సొంత ఎజెండా కోసం చేస్తున్న చర్యలకు, ప్రవర్తనకు నిరసనగా ఇటీవల ఎన్నికల్లో గెలిచిన 7 వార్డు సభ్యులు.

1. బొచ్చు రజిత కిషన్ యాదవ్ BRS 1 వ వార్డ్
2. బొచ్చు సంతోష సంపత్ యాదవ్ BRS 3 వ వార్డ్
3. దొంతర బోయిన బాబు BRS 4 వ వార్డ్
4. మాచర్ల యాదగిరి BRS 5 వ వార్డ్
5. తాడూరి బాబు BRS 8 వ వార్డ్
6.దొంతరబోయిన సౌందర్య బాబు BRS 9 వ వార్డ్
9.చంచల రాజవ్వ కనకయ్య BRS 10 వ వార్డ్

బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది .ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరడం జరిగిందన్నారు ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవడానికి మా వంతు కృషి చేస్తామని అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి తమ వంతు శాయశక్తుల కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ బొచ్చు ఎల్లయ్య గ్రామ యూత్ అధ్యక్షుడు మాట్ల మురళి గ్రామ కాంగ్రెస్ నాయకులు బొచ్చు కనకయ్య ఎం డి రేష్మ వాలాద్రి అంజిరెడ్డి యూత్ నాయకులు రాకేష్ గౌడ్, సాయికృష?, శ్రీకాంత్,స్వామి నవీన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవారికి దుప్పట్లు పంపిణీ .

## – దళితరత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ .

మేకార్తి దినపత్రిక జనవరి 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



హనుమకొండ జిల్లా సెంట్రల్ బాప్టిస్ట్ చర్చ్ లో ఉన్నటువంటి పేదలందరూ చలికి ఇబ్బంది పడటంతో విషయాన్ని తెలుసుకున్న ఎం ఎస్ పి జాతీయ నేత,దళితరత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ అక్కడి పేదలందరికీ గురువారం దుప్పట్లను పంపిణీ చేసి వారికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలం పేదవారు చలిని తట్టుకోవడానికి స్వెటర్స్ దుప్పట్లు పంపిణీ చేయడం నాకు ఆనందంగా ఉందని అన్నారు.మానవసేవే మాధవ సేవగా భావించి ఈ పేదలకు దుప్పట్లను అందజేశానన్నాడు.ఇటువంటి వారికి ప్రజలందరూ ముందుకు వచ్చి తగిన సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని పేర్కొన్నారు.

# డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరి

## జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్
## రోడ్డు మాసోత్సవాల సందర్భంగా వాహనాల తనిఖీ లు

మేకార్తీ దినపత్రిక జనవరి 02 సిరిసిల్ల మండల రిపోర్టర్
డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కార్ల వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లకూడదని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. స్పీడ్ కంట్రోల్ లో ఉండాలని, వాహనం రివర్స్ లో వెళ్లేప్పుడు తప్పనిసరిగా వాహనం కింద, వెనుక గమనించాలని పేర్కొన్నారు. సీటు బెల్టు పెట్టుకుని వాహనాన్ని నడిపిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలను నడిపిన వారికి దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. వాహనాలకు వాహన భద్రతా స్టిక్కర్లు అతికించారు. సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనం నడుపుతామని వాహన దారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేత అభివృద్ధి ప్రదాత

## – కొమ్మూరి ప్రతాపరెడ్డి పుట్టినరోజు వేడుకలు

మేకార్తి దినపత్రిక జనవరి 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే లికొమ్మూరి ప్రతాప్ రెడ్డిలికి జనగామ నియోజకవర్గం కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ూజజ% సభ్యులు డా.లక్ష్మీనారాయణ,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జనగామ బ్లాక్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,మెడ శ్రీనివాస్, గాదేపాక రాంచందర్, బనుక సిద్ధిరాజ్ యాదవ్, భాస్కర్, దుర్గేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, నరేందర్, తాంద్ర ప్రవీణ్,చిన్న,రఘు, ప్రకాశ్,రాజు,వివిధ మండలాల నాయకులు, వివిధ గ్రామాల, వార్డుల అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి లో ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు.

మేకార్తి దినపత్రిక జనవరి 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురవెల్లి కమాన్ దగ్గర నుండి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేశారు. అనంతరం వేద పాఠశాల పిల్లలకు మరియు సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ , సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెరుగు కృష? , దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి , కొమురవెల్లి మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు వివిధ మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పుట్టినరోజు వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో జనగామ నియోజకవర్గం అంతా అభివృద్ధి చెందాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు.

# కరాటే విద్యార్థులతో మాస్టర్ నూతన సంవత్సర వేడుకలు.

మేకార్తి దినపత్రిక జనవరి 2
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ సాజిద్ పాషా పాఠశాల విద్యార్థులకు గత కొన్ని నెలలుగా కరాటే శిక్షణ ఇస్తున్నాడు. ఇటీవల వారు శిక్షణ పొంది జిల్లా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొంది ప్రశంసా పత్రాలు అందుకొని పలువురు విద్యార్థులు ఎల్లో బెల్ట్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ పాషా మాట్లాడుతూ .. కరాటే ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతంగా మానసిక ఉల్లాసంగా ఉంటూ ఆత్మ రక్షణ కోసం ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించాలని పాషా సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున కేక్ కట్ చేసి ఉపాధ్యాయుడు, విద్యార్థులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, కరాటే విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ పాలకవర్గం

**– అర్బన్ కాలనీ చర్చిలో పాలక వర్గ సభ్యులను సన్మానించిన దేవయ్య పాస్టర్ మరియు సహచరులు**

**– పట్టణంలో పలు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు ఇండ్ల ముందు రంగు ముగ్గులను చెరిపిన ఆకతాయిలు**

**మేకార్తీ దినపత్రిక జనవరి 02** : నూతన సంవత్సరం పురస్కరించుకొని 2026 లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో దమ్మపేట పట్టణ ప్రజలకు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, రూపా రాంబాబు, చిన్నశెట్టి నాగలక్ష్మి, దాసరోజు సరిత, చాట్ల శ్రీనివాసరావు, దారా రమేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచాయతీ సిబ్బందికి తెలిపారు. దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు వార్డు సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. తదనంతరం ప్రధాన రహదారిలో గల డ్రైనేజ్ ప్రక్కన మంచి నీరు పైపు లీకేజ్ అయ్యి నీరు వృథాగా పోతున్న ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే సంబంధిత సిబ్బందికి మంచి నీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలి అని సూచించారు. పట్టణంలో 2, 3 మరియు 4 వార్డులలో గల కాంగ్రెస్ పార్టీ కి చెందిన వార్డు సభ్యులు, నాయకులు, మద్దతు దారుల ఇండ్ల ముందు నూతన సంవత్సరము సందర్భంగా మహిళలు ముగ్గులు వేసి రంగులు దిద్దిన వాటిని అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గులను వేసిన రంగులను చెరిపిన విషయం తెలుసుకొని సంభందిత ఇండ్ల ముందు చెరిపిన ముగ్గులను పరిశీలించి, ఇలాంటి డిజారుడు పనులను, వికృత చేష్టలు చేస్తున్న వారికి గుణపాఠం చెప్పిస్తామని హెచ్చరించారు. ఆహ్వానం మేరకు బంజారా కాలనీ లో గల రమణ పాస్టర్ గా చేస్తున్న చర్చిని మరియు అర్బన్ కాలనీలో గల దేవయ్య పాస్టర్ గా చేస్తున్న చర్చిని సందర్శించగా పంచాయతీ పాలక వర్గ సభ్యులను మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి చిట్టిబాబు, చవ్వా పోలయ్య, కందుల వెంకటేశ్వరావు, రొయ్యల కుమార్, ధర్మసోతు నరేష్, కుప్పాల రాంబాబు, గట్ల నాగరాజు లను పాస్టర్ దేవయ్య మరియు సహచరులు సన్మానించారు. తదనంతరం చర్చి నిర్వాహకులు చర్చికి వచ్చే వృద్ధులకు పంచాయతీ పాలకవర్గం మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ద్వారా చీరలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకట్రామారావు, కే.వి సత్యనారాయణ, పందూరి వీరబాబు, దాసరోజు రామారావు, షేక్ బాషా తదితరులు ఉన్నారు.

# క్రాంతిజ్యోతి,చదువుల తల్లి ... సావిత్రిబాయి పూలే

**– జనవరి 3 : సావిత్రిబాయి పూలే 195 వ, జయంతి**

**మేకార్తి దిన పత్రిక, జనవరి 2, కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో**

మనదేశంలో ఆడపిల్లల చదువు ,వారి అభ్యున్నతి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలే కృషేనని చెప్పవచ్చు. మహిళల అభివృద్ధికి పాటుపడిన మొట్టమొదటి బహుజన మహిళ ఆమె. సమస్యలపై మడమ తిప్పని పోరాటమే ఆమె ధీరత్వం. ఆకలి గొన్నవారికి కడుపునింపడమే ఆమె ఆరాటం. సమాజంలో అసమానతలు తొలగించడమే ఆమె లక్ష్యం. అక్షర సమాజం ద్వారా సమాజ అభ్యున్నతే ఆమె జీవిత ధ్యేయం. అట్టడుగు వర్గాల మహిళల హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి ,అణగారిన వర్గాల మాతృమూర్తి సావిత్రిబాయి పూలే. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకిలించి శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య. కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆమె. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. నూతన వ్యవస్థ కోసం ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసింది. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే. ఆమె మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించింది. సావిత్రిబాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంలో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లాలో బోధన్, నాందేడ్, కొండలవాడి ప్రాంతంలో, అదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు. సావిత్రిబాయి పూలే తన 9వ యేట 12 ఏళ్ల జ్యోతిరావు పూలే ను 1840 లో వివాహ మాడింది. నిరక్షరాస్యురాలుగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలయింది. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848లో భర్త జ్యోతిరావు తో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపడం ఉన్నత, అగ్రవరా?లకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచి వెళ్లే దారిలో బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడడం వంటివి చేశారు.బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తర్వాత మార్చుకొని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకొని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా నా విధిని నేను నిర్వహిస్తున్నానని చెప్పేది. అయినా రోజు వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంపను పగలగొట్టింది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం, గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంతమంది పుస్తకాలు సేకరించారు. మోరో విఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. పూలే దంపతులకు సొంత పిల్లలు లేరు. కానీ ఆ జంట యశ్వంతరావు (బ్రాహ్మణ వితంతువు కుమారుడు) ను దత్తత తీసుకున్నారు.

**ఉపాధ్యాయురాలిగా:**

అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. నాలుగు సంవత్సరాల్లో గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలను ప్రారంభించి, ఉచిత విద్యను అందించారు. 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె. దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్లు మాత్రమే. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొంది. ఈ నేపథ్యంలోనే 1849 లో పూలే ,సావిత్రిబాయి దంపతులను గృహ బహిష్కారానికి గురి చేశారు. 2025లో తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించింది.సామాజిక విప్లవకారిణి గా: ఆమె మానవ హక్కుల గురించి, ఇతర సామాజిక సమస్యల గురించి, స్త్రీలను చైతన్యపరచడానికి 1852 లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది. లింగ సమస్యలకు తోడుగా కుల, పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారత కోసం ఈ సంస్థ కృషి చేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి పూలే. అసత్యాలతో, అగ్రవర? దురాహంకారపు నిచ్చిన మెట్ల కుల వ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో తన భర్త మహాత్మా జ్యోతిబా పూలే తో కలిసి 'సత్యశోధక్ సమాజ్ ' ను ప్రారంభించి బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతోమంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గరవేతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్ళల్లో వెలుగు చూశారు. అలా పురుడు పోసుకుని తన వద్దే వదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేశారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకలను చైతన్యపరిచి వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు సావిత్రిబాయి. తర్వాత 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యశోధన కోసం ఉద్యమాన్ని నడిపారు పూలే. ఈ సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రిబాయి పూలే నేతృత్వంలో నడిచేది.. వివాహాలు వంటి శుభకార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబర్ 25 న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలు కుమార్తెతో సత్యశోధక్ సమాజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వివాహం జరిపించింది. 1868 నుంచి సావిత్రిబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి, 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు బారినపడిన కుటుంబాలలోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించారు. సావిత్రిబాయి సంఘసంస్కర్త గానే కాదు, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1854లో ఆమె తన కవితా సంపుటి "కావ్యపూలే" ను ప్రచురించింది. మరో కవితా సంపుటి ' పావన కాశీ సుబోధ్ రత్నాకర్' ను 1891 లో ప్రచురించింది. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892 లో పుస్తక రూపంలో వచ్చాయి.భర్త మరణం: జ్యోతిరావు పూలే 1890 నవంబరు 28 న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగింది. ఈ దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చేతికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. పూలే మరణాంతరం సత్యశోధక్ సమాజ్ బాధ్యతలు స్వీకరించి నడిపించింది. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని



వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రిబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు. మరణం: 1896 – 97 లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు, పేదల కోసం జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890 వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులాలకి చెందిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో మరణించింది. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడు. సావిత్రిబాయి పూలే జయంతిని భారత దేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నాము. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జ్ఞాపకార్థం తపాలా బిళ్ల ను విడుదల చేసింది. పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పూలే పేరు పెట్టారు. తన వ్యక్తిత్వంతో సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేసి, ప్రేమ, అంకితభావం, కర్తవ్య దీక్షలతో ప్రజల మనసును గెలుచుకున్న ఆమె తన సామాజిక లక్ష్య సాధన కోసం జీవితాంతం నడిచింది. అణగారిన, దళితుల, స్త్రీల అభ్యున్నతి కోసం కృషిచేసి తన జీవితాన్ని తర్వాత తరాలకు ఆదర్శంగా నిలిచింది. అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి పూలే ప్రాముఖ్యత గొప్పది. సావిత్రిబాయి మనందరికీ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం రూపంలో సదా గుర్తుండిపోతుంది. ఆమె చేసిన సేవలు, నడిపిన ఉద్యమాల ఫలితాలు నేటి మహిళా జీవితాలలో మనం చూస్తూనే ఉంటాం. క్రాంతి బాయి గా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతారగా వెలుగొందుతూనే ఉంటుంది.

# వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి: న్యాత నవీన్

**– నూతన సర్పంచులకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఘన సత్కారం**

**– ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సర్పంచులు పనిచేయాలి: న్యాత నవీన్**

**మేకార్తి దినపత్రిక, జనవరి 2, వేములవాడ ఆర్ సి**





వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలకు విచ్చేసి సర్పంచులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ?సత్కారం పొందిన వారిలో వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి సర్పంచ్ ఇటిక్యాల రాజు, అనుపురం సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం, కొడుముంజ సర్పంచ్ కదిరే రాజ్ కుమార్, ఉప సర్పంచ్ వేముల నాగరాజు, మారుపాక సర్పంచ్ దొబ్బల మల్లేశం, గుర్రంవానిపల్లి ఉప సర్పంచ్ కొమురక్క, చీర్లవంచ సర్పంచ్ కిరణ్మయి మధు పటేల్, వార్డు సభ్యులు కంకణాల శేఖర్ బాబు, మూదం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

–ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అధిక నిధులు కేటాయించి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అండదండలతో సర్పంచులందరూ సమన్వయంతో పనిచేసి సంక్షేమ పథకాలను గడపగడపకూ చేరవేయాలని ఆయన సూచించారు.

–ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, అర్బన్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఇటిక్యాల లింగయ్య, అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం.

**మేకార్తి దినపత్రిక, జనవరి 2, వేములవాడ ఆర్ సి,**



ఈ సందర్భంగా స్థానిక పద్మశాలి సంఘం లో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ రాజన్న క్షేత్రం వేములవాడ మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష? కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేసే మున్సిపల్ జెండా ఎగరవేయడానికి దోహదపడాలని అన్నారు చెన్నమనేని వికాస్ బాబు మాట్లాడుతూ ముందు కంటే బీజేపీ ఇప్పుడు బలంగా ఉంది మన పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్ సిరికొండ శ్రీనివాస్ కృష?స్వామి స%శీ%టి మహేష్ రేగుల రాజ్ కుమార్, రాధిక వివేక్ రేగుల సంతోష్ వెంకన్న రేణికింది అశోక్ గడ్డమీద శ్రీను పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుద

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**– కొండన్నపేట గ్రామంలో విషాదఛాయలు**

**మేకార్తి దినపత్రిక వేములవాడ ఆర్ సి, జనవరి 02:**



వేములవాడ రూరల్ కొండన్నపేట గ్రామానికి చెందిన రాచర్ల రాజేశం రోడ్డు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.

మృతుడు రాజేశం ఆర్టీసీ కండక్టర్ పనిచేస్తున్నాడు. బుధవారం రాజేశం విధులు పూర్తిచేసుకొని, రాత్రి ఇంటికి వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న స్తంభానికి ఢీ కొట్టగా, అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రాజేశం మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా కేటీఆర్ సేన ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం అయినవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలో కేటీఆర్ సేన ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు ప్రతి ఏటా నూతన సంవత్సరాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మింట్ రెడ్డి అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో, గ్రామ నూతన సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్ సహకారంతో పేదలు, అవసరమైన వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనాల నరేష్ మాట్లాడుతూ యువత డిసెంబర్ 31 అర్ధరాత్రి అనవసర వేడుకలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్-మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో పాల్గొనే దాతలుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మింట్ రెడ్డి అశోక్, అయినవోలు గ్రామ సర్పంచ్ గడ్డం రఘు వంశీ గౌడ్, వర్ధన్నపేట ఇన్‌చార్జ్ చిర్రా సుమన్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తరుణ్, ప్రముఖ వ్యాపారవేత్త మైనాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



నందిగామ పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు డాక్టర్ జగన్మోహనరావు నూతన సంవత్సర కేకును కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారునియోజకవర్గంలోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు నాయకులు అభిమానులు వివిధ హోదాలలో ఉన్న ప్రముఖులు జగన్మోహన్ రావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని వేడుకున్నారు

## గరిమెళ్ళపాడు హెచ్ ఎన్ టి సి ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



చుంచుపల్లి :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, (గురువారం) గరిమెళ్ళపాడు హెంట్స్ నర్సరీని సందర్శించారు. సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిమెళ్ళపాడు హెంట్స్ ను పూర్తిగా కలియతిరిగి పరిశీలించారు. గతంలో ఉన్న పాత భవనాలను ఒక్కొక్కటిగా నిశితంగా పరిశీలించారు.అలాగే ప్రస్తుతం నర్సరీలో ఉన్న మొక్కలు, గతంలో ఉన్న మొక్కలు, వివిధ విభాగాలు తదితర ప్రతి ప్రాంతాన్ని క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి, హార్టికల్చర్ సిబ్బంది రాజారామ్ నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.తదనుగుణంగా గతంలో నర్సరీ ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో సమీక్షించి, మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అవసరమైన చర్యలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకప్పటిలాగా మళ్లీ పూర్వ వైభవం తీర్చిదిద్దేలా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ నాయకులు

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



భూపాలపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిరిసెట్టి సంకీర్త్ ఐపీస్ ని సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ నూతన సంవత్సర సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సన్మానించి, చిన్న గిఫ్ట్‌ను అందజేశారు. జిల్లా నాయకులు మహేశ్వర్ నాయక్, ఆదిశ్ నాయక్ లతో కలిసి ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నాయకులు అభినందించారు.

## నూతన సంవత్సర లో ప్రజలు సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి : మంత్రి అడ్లూరి కొండగట్టు వేములవాడ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మేకార్తి దినపత్రిక జనవరి 2**



నూతన సంవత్సరం 2026లో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు గురువారం నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి, సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించగా ఆలయ పూజారులు పూర?కుంభంతో స్వాగతం పలికినారు అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,"కొత్త సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో మరింత అభివ ృద్ధి సాధించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలు, బడుగు బలహీన వర్గాలకు మరింత ఉపయోగపడేలా క ృషి చేస్తాం. ప్రజల ఆశీర్వాదంతో ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమము

**మేకార్తి దినపత్రిక జనవరి 2**

కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ తెలిపారు ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటి ఇంటి సర్వే కార్యక్రమంలో1436 టిమ్లు పాల్గొని 247693 ఇండ్లను సందర్శించి ,8,89,635 మంది వ్యక్తులను, జిల్లాలో ప్రతి ఇంటిలోని వ్యక్తులను క్షుణ?ంగా పరిశీలించి 1708 మంది కుష' అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఇప్పటివరకు వచ్చినటువంటి అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులు గా నిర్ధారించి ముందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు సమాసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర?ంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే



దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును మరియు అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.సమాజంలో ఇంకాకుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి ,వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్డీఏ కూటమి నేతలు అధికారులు ప్రజలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**మేకార్తి దినపత్రిక జనవరి 2**



నందిగామ పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం ఆవరణ నూతన సంవత్సర శుభాకాంక్షలతో నిండిపోయింది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎన్డీఏ కూటమి నేతలు వివిధ శాఖల అధికారులు ప్రజలు తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయానికి వచ్చిన ఎన్డీఏ కుటుంబ నేతలకు నియోజకవర్గ ప్రజలకు అధికారులు పార్టీ శ్రేణులకు హ ృదయపూర్వక నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు కొత్త సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం శాంతి అభివ ృద్ధి సంక్షేమం తీసుకురావాలని ఆకాంక్షించారు కూటమి పాలనలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు వివిధ హోదాల కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు

## విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాల ల్లోనే తిమ్మాపూర్ మండల బీజేపీ

**మేకార్తి దినపత్రిక జనవరి 2**

అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.ప్రభుత్వ పాఠశాల ల్లోనే విలువలతో కూడిన విద్య నేర్పించబడుతుందని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను గురువారం నల్లగొండ జడ్పి పాఠశాల విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సైకిల్ పంపిణి కార్యక్రమానికి అతిధిగా హాజరైన జగదీశ్వరాచారి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టపడి చదువుకొని 10 లో అత్యధికంగా మార్కులు తెచ్చుకున్నవారికి ఏదో ఒక సహాయం అందిస్తామని నల్లగొండ, మక్తపల్లి సర్పంచ్ లు ప్రకటించారు.మోదీ గిఫ్ట్ పేరిట



ఉచితంగా సైకిల్ లను సంజయ్ కు 10/10 జీపిఏ సంపాదించి రిటర్న్ గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ సర్పంచ్ జింక మారుతి,మక్తపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, బాలయ్యపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ లను శాలువాలతో సన్మానం చేసారు.జిల్లా ఈసి చింతం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మార్క హరి, ఓబీసి అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజు,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వార్డు సభ్యులు నారాయణపురం తిరుపతి, జాడి రాజు, స్థానిక బీజేపీ కార్యకర్తలు గాండ్ల రాము, ప్రదీప్ రెడ్డి, సాయి క్రిష?,జక్కుల ప్రశాంత్,సుగుణాకర్, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భీమ్ గోరేగావ్ శౌర్య దినోత్సవం మహార్ అమర సైనికుల నివాళి



**మేకార్తి దినపత్రిక జనవరి 2**

ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో బౌద్ధ సమాజ్ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో భీమ్ గోరేగావ్ శౌర్య దినోత్సవం సందర్భంగా అమరులైన మహార్ సైనికులకు నివాళులు అర్పించారు బౌద్ధ మహాసభ అధ్యక్షులు మహూల్కర్ అశోక్ మాట్లాడుతూ 18 18 జనవరి 1న 500 మంది మహార్లు 28 వేల పిశ్వ సైనికులను ఎదిరించి శతాబ్దాలుగా అవమానానికి గురైన వర్గం ఆత్మగౌరాహాన్ని చాటుకున్నారని అది సమానత్వానికి ఆత్మ గౌరవానికి గెలుపని అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఉప్రే విజయ్, ఉప్రే రోషన్, దుర్గం పెంటు, దుర్గం శ్యామ్ రావు, దుర్గం సందీప్, దుర్గం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ వాంకిడి ఉప సర్పంచ్ ముండే దీపక్, దొంగే రమేష్,దుర్గం శ్యామ్ రావు, జాడే పాండు, దుర్గం దుర్గాజి , మాత్మ దేవాజీ మరియు మహిళా మండలి సభ్యులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జిఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**

సింగరేణి:కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయం ఆవరణలో గురువారంన నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు విచ్చేసి కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిఎంగారు మాట్లాడుతూ, కార్మికులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఏరియాకు ఉద్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో పూర్తి చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలలో రక్షణతో చేయుటకు సహకారాన్ని అందిస్తున్న అధికారులకు, ఉద్యోగులకు కార్మికుల సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు.ఈ సంవత్సరం యువ రక్తంతో నిండిన సింగరేణి చూస్తున్నానని, ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్షాన్ని తప్పకుండా సాధించగలమని అన్నారు.సింగరేణి సంస్థ ప్రతి ఒక్క ఉద్యోగ సంక్షేమానికి ఆరోగ్యానికి ఎన్నో లక్షలు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడడం లేదు



అని తెలియజేసినారు. ప్రతి ఒక్క ఉద్యోగి వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహించి తగిన జాగ్రతలు వహించాలని తెలియజేసినారు. ట్రీట్మెంట్ విషయంలో సింగరేణి కల్పించే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేసినారు. ఉద్యోగస్తుడు ఆరోగ్యంగా ఉండడం కోల్ ప్రొడక్షన్ కు కూడా సహాయపడుతుందని, కొత్తగూడెం ఏరియా ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి రవాణాలలో ఎన్నో సరికొత్త రికార్డులను స ృష్టిస్తూ కొత్తగూడెం ఏరియా పేరు సింగరేణి లోనే రికార్డును నెలకొల్పడం ఎంతో సాంతోషదాయకమని, దీనికి ముఖ్య భూమిక పోషిస్తూ భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను అదికారులను అభినంధించినారు.అనంతరం ఈ సంవత్సరంలో 01. జనవరి 2026నకు గాను సర్వీసులు లింకెడ్ ప్రమోషన్స్ (కొత్తగూడెం ఏరియా (74) %డ% సత్తుపల్లి ఏరియా (40)) టైం రేటెడ్ వేకెన్సీ (కొత్తగూడెం ఏరియా (27) %డ% సత్తుపల్లి ఏరియా (15)) లలో అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్లను జిఎం అందజేసి ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగస్తులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు మార్చి, 2024 సంవత్సరం వరకు సీఎంపీఎఫ్ ఎకౌంట్లో ఉన్న మొత్తం అమౌంట్ వివరాలను తెలియజేసే స్లిప్పులను అందజేశారు కాంట్రాక్టు ఉద్యోగస్తులు వారి మొత్తం సర్వీసు అయిపోయేంతవరకు ఆ అమౌంట్ ను తీసుకోకుండా దాచుకొని పదవి విరమణ అనంతరం వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ఈ సందరరేగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తోపాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్,ఎస్ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజిఎంలుసిహెచ్.రామక ృష?, బీభత్స, జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, వివిధ విభాగాలధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు, ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు జి.ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా సేవ నూతన సంవత్సర వేడుకలు - 2026

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



సింగరేణి :గురువారం)న గత నెల 24, డిసెంబర్ 2025న ప్రారంభించుకున్న జ్యూట్ బ్యాగ్ మేకింగ్ కోర్స్ నేర్చుకుంటున్న సి.ఈ.ఆర్ క్లబ్ ను కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి మధురవాణి సందర్శించి వారు నేర్చుకుంటున్న జ్యూట్ బ్యాగ్ తయారీ కోర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ జ్యూట్ బ్యాక్ తయారీ ని శ్రద్ధతో క్రమశిక్షణతో తగిన సమయాలలో హాజరై తయారీ నేర్చుకోవాలని వారి కుటుంబాలను ఆర్థికంగా మెరుగుపరుచుకోవాలని అన్నారు.ప్రస్తుతం కాలంలో ప్లాస్టిక్ ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణ కాలుష్యం అవుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఈ జ్యూట్ బ్యాగ్ తయారీ కార్యక్రమాలను నిరుద్యోగ మహిళలకు నేర్పించి వారికి స్వయం లబ్ధిని చేకూరేలా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ఈ కార్యక్రమాలను చేపట్టారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగపరుచుకోవాలని ఈ సందరరేగా తెలియజేశారు.అనంతరం వారు సి.ఈ.ఆర్ క్లబ్ నందు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్చుకుంటున్న సేవా సభ్యులతో నూతన సంవత్సరం-2026 సంధరమేుగా సేవా సెక్రటరీ వై అనిత లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు శ్రీమతి జి మధురవాణి తో పాటు సేవా సెక్రెటరీ వై. అనిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్పిస్తున్న టీచర్ పద్మావతి సేవ కో-ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, నేర్చుకుంటున్న సేవా సభ్యులు పాల్గొన్నారు

# నూతన సంవత్సరం 2026 సందరరేగా ప్రముఖులతో డైరీ ఆవిష్కారం కరిసే మధు

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మరియు జగ్గయ్యపేట పట్టణంలో నూతన సంవత్సరం నందిగామ సబ్ డివిజన్ పరిధిలో ప్రముఖుల చేతులు మీదుగా కరిసే మధు డైరీని ఆవిష్కరింప చేయించారు అంతేకాకుండా నందిగామ మరియు జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు వివిధ రంగాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు డైరీ ఆవిష్కరణ అనంతరం పలువురు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ లక్ష్య సాధనకు క ృషి చేయాలని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ డైరీ విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఎస్సీ-ఎస్టీ జర్నలిస్టు మీడియా ఓనర్స్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధును అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు కార్యక్రమం చివరలో నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ కరిసే మధు అందరికీ డైరీలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయక్ ఎస్సీ ఎస్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము పండు కమిటీ నెంబర్ దేశ పోగు ప్రసాద్ సీనియర్ జర్నలిస్టు పాలడుగు సాంబ మీడియా మిత్రులు ఖుదుస్ చందు తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కలిసి కేక్ కట్ చేసిన గద్దె అనురాధ కేశినేని శివనాథ్ చిన్ని విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు**

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**

నందిగామ పట్టణం కాకాని నగర్లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం నాడు నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నూతన సంవత్సర కేకును కట్ చేశారు

ఈ సందరరేగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గ ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరం అందరికీ ఆరోగ్యం ఆనందం శాంతి మరియు అభివ ృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివ ృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ ప్రతి కుటుంబానికి మేలు చేసే దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు ఈ వేడుకల్లో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ రాష్ట్ర వ్యవసాయ



మార్కెట్ కమిటీల సంఘం ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మున్సిపల్ చైర్పర్సన్ మండల క ృష?కుమారి వివిధ హెూదాల రాష్ట్ర డైరెక్టర్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు కూటమి నేతలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతించారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేస్తామని ఈ సందరరేగా నాయకులు స్పష్టం చేశారు

# ‘పిల్లల గొడవ.. పెద్దల ఘర్షణ’

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**

నూతన సంవత్సర వేడుకల్లో చోటుచేసుకున్న చిన్నపిల్లల గొడవ కాస్తా పెద్దల మధ్య ఘర్షణకు దారితీసిం %స్త్రజ%ది. మునిపల్లి మండలం మల్లికార్జునపల్లిలో అర్ధరాత్రి ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ దాడిలో పాండు (40) తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది బాధితుడికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# వాసవి పెనుగొండగా మార్చడం అభినందనీయం

**ఆర్యవైశ్య సంఘం జిల్లా నేత పారేపల్లి సాయిబాబు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ఆర్యవైశ్యులు**

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**




పెనుగొండ క్షేత్రంలో జన్మించిన ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జన్మస్థలం ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాసవి పెనుగొండగా అసెంబ్లీలో తీర్మానం చేయటం అభినందనీ యమని యన్. టి. ఆర్. జిల్లా ఆర్యవైశ్య సంఘం నేత పారేపల్లి సాయిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెనుగొండ పట్టణం లో బుధవారం అధికారులు వాసవి పెనుగొండ గా సూచిక బోర్డు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులను గౌరవించి అసెంబ్లీలో తీర్మానం చేయించడం పట్ల క ృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తూ వారి మనోభావాలకనుగుణంగా నడుస్తున్నదని కొనియాడారు

# బంజారా హిల్స్ లో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం హరే క ృష గోల్డెన్ టెంపుల్ లో ఉన్న శ్రీ నరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిదామోదర రాజనర్సింహ.

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం హరే క ృష గోల్డెన్ టెంపుల్ లో ఉన్న శ్రీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు . ఈ సందర్భంగా మంత్రి గారికి ఆలయ అర్చకులు పూర? కుంభ స్వాగతం పలికారు . ఆలయం లో స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం దేవాలయం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హరే క ృష టెంపుల్ అద్వర్యం లో రూపొందించిన ఆధ్యాత్మిక పుస్తకాలతో వేసిన తులాభారం లో మంత్రి పాల్గోన్నారు . తులాభారం వేసిన వందల ఆధ్యాత్మిక పుస్తకాలు., భగవత్ గీత లను భక్తులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉచితంగా పంపిణి చేశారు .

# హరీష్ రావు గారిని కలిసిన మాద్రి ప ృథ్వీరాజ్ గారు.

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



నూతన సంవత్సరం సందరరేగా పటాన్చెరు బీఆర్ఎస్ నాయకులు, %వీణ=% ఫౌండేషన్ కో ఫౌండర్ మాద్రి ప ృథ్వీరాజ్ గారు మాజీ మంత్రి మరియు సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా హరీష్ రావు గారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ మరింత విస్త ృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.మాద్రి ప ృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఆశయాలు, నాయకత్వం ప్రజలకు మరింత దగ్గర చేయడానికి పటాన్చెరు నియోజకవర్గంలో సమిష్టిగా పనిచేస్తామని, అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో క ృషి మరింత పెంచుతామని స్పష్టం చేశారు నూతన సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని, ప్రజలకు మంచి భవిష్యత్తును అందించాలని ఆకాంక్షించా రూ.

# రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి

**మేకార్తీ దినపత్రిక జనవరి 02**



రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని పెబ్బేరు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) వాసుదేవ రావు అన్నారు. గురువారం పెబ్బేరు ఎంవీఐ కార్యాలయంలో పెబ్బేరు ఎస్సై%--%2 దివ్య రెడ్డితో కలిసి మాసోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. అతి వేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, బైక్ నడిపే వారు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనం తోలరాదని,కారు నడిపేవారు సీటుబెల్టు పెట్టుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.ఆటోలు,మ్యాక్సి క్యాబ్లు,లారీలు,స్కూలు బస్సులు నడిపే వారు రహదాని భద్రతా నియమాలను ఆటించాలని, వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల సభ్యులు శ్రీనివాస్ గౌడ్,ఉషన్న, ఆఫీసు సిబ్బంది ఉమారాణి, వెంకటేష్,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి: కలెక్టర్

మేకార్తీ దినపత్రిక జనవరి 02
కొత్త సంవత్సరంలో జిల్లా అభివ ృద్ధికి ఉద్యోగులు క ృషి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్యను ఉద్యోగులు కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు

## మాజీ మేయర్ సునీల్ రావు క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

మేకార్తీ దినపత్రిక జనవరి 02
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సునీల్ రావు అధ్యక్షత వహించారు. క్యాంపు కార్యాలయం సిబ్బంది పాల్గొని నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందరరేగా సునీల్ రావు మాట్లాడుతూ నగర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, అభివ ృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.



## నందిగామ డివిజన్ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవో బాలక ృష



మేకార్తీ దినపత్రిక జనవరి 02
కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర?యాలు కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటూ నందిగామ డివిజన్ ప్రజలందరికీ నందిగామ ఆర్డిఓ కే బాలక ృష? 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం ఆనందం శాంతి సుభిక్షతను అందించాలని ఆర్డిఓ బాలక ృష ఆకాంక్షించారుగత ఏడాది ప్రజల సహకారం ఆశీర్వాదాలతో నందిగామ డివిజన్ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేయగలిగామని పేర్కొన్నారు ఈ 2026 నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సంతోషాలు శుభఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

## నూతన సంవత్సరం సందరరేగా క్రైస్తవ ఆలయాలకు బియ్యం వితరణ

మేకార్తీ దినపత్రిక జనవరి 02
పెనుబల్లి మండలానికి చెందిన జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు కర్రి కమలాకరావు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా కొత్తకారాయి గూడెంలోని నాలుగు చర్చిలకు ప్రతి ఒక్కటికి 25 కిలోల బియ్యం ప్యాకెట్ చొప్పున విరాళంగా అందజేయడం జరిగింది ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సేవాభావం చాటుతూ పేదల సేవే పరమావధిగా భావిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు



## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు



మేకార్తీ దినపత్రిక జనవరి 02
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆమెకు పూల మొక్కలు, నోటుబుక్స్ అందజేశారు. ప్రజాసేవలో జిల్లా యంత్రాంగం మరింతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పెసరు విజయ్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవతా సేవలే లక్ష్యంగా రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు జిల్లాకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కలెక్టర్ స్నేహ శబరీష్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ.వి. శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ న్యూ ఇయర్ రేవంత్ అన్న..

– ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల రాజేందర్ రావు..
– కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి..
– మేయర్ పీఠం దక్కించుకోవాలి..
– సీఎం రేవంత్ రెడ్డి సూచన..



మేకార్తీ దినపత్రిక జనవరి 02
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలు ఉండగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఒంటి చేత్తో గ్రౌండ్లో ఉండి గెలిపించానని ముఖ్యమంత్రి కి రాజేందర్ రావు వివరించారు. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాలపై ప్రత్యేక ద ృష్టి సాధించానని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు కోసం అర్ధరాత్రి వరకు ప్రచారం నిర్వహించానని సీఎం ద ృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వారికి అన్ని రకాలుగా వెన్ను దన్నుగా ఉండి 11 మంది సర్పంచులను గెలిపించానని తెలిపారు. కరీంనగర్ నగరం తో పాటు కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రౌండ్లో ఉండి వర్క్ చేస్తున్నానని ముఖ్యమంత్రికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతము. సర్పంచుల గెలుపులో కీలక పాత్ర పోషించిన రాజేంద్రరావును ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రాజేందర్ రావు పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో కరీంనగర్ నగర పాలక సంస్థ పై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా పనిచేయాలని రాజేందర్ రావుకు ముఖ్యమంత్రి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మేయర్ పీఠం దక్కించుకునేలా క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారని రాజేంద్రరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేళ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు సర్పంచ్ ఎన్నికల్లో 11 మందినీ గెలిపించడంపై సీఎం రేవంత్ రెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి సంతోషం వ్యక్తం చేశారని రాజేంద్ర రావు పేర్కొన్నారు.

# రోమన్ క్యాథలిక్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మేకార్తీ దినపత్రిక జనవరి 02
అశ్వారావుపేట లో స్థానిక అపోస్తుల రాగ్ని దేవాలయం (ఆర్ సి ఎం చర్చ్) లో గురువారం నూతన సంవత్సర వేడుకలు విచారణ గురువులు రే.వ.ఫాదర్ టోనీ ప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుండి నూతన సంవత్సర ఆరాధన లు, దివ్య బలి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా టోనీ ప్రసన్న మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అందరూ ఎంతో సంతోషంగా ఘనంగా జరుపుకుంటారని , గడిచిన ఈ సంవత్సర కాలం చేసినటువంటి తప్పులను , వ్యసనాలను సరిదిద్దుకొని నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలని , రాబోయే కాలంలో కొత్త సంవత్సరములో దేవుని యొక్క ఆశీర్వాదాలు నిండుగా మెండుగా పొందుకోని, నూతన ఆత్మ ,నూతన బలం, నూతన శక్తితో పొందుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రేమ ,శాంతి ,సమాధానం ,సంతోషం కలిగి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమ ఆరాధనల కి స్కూల్ కరస్పాండెంట్ రే.వ.ఫాదర్ బినయ్, ఫాదర్ యాకుబ్ రాజ్,ఫాదర్ కిరీటి,ప్రిన్సిపల్ సిస్టర్ టెన్సీ జేవియర్, సిస్టర్స్ మేరీ జాన్, రోస్ లీ సంఘ కాపరులు జోసెఫ్ , చార్లెస్, శ్యాంసుందర్ ,మధు, ప్రభావతి సంఘ పెద్దలు జుజ్జారపు అప్పారావు, తగరం నిర్మల, జుజ్జారపు రాంబాబు, కొనకళ్ల శేఖర్, బొడ్డపాటి ఉదయ్, ఎన్ .నాగరాజు,కలపాల మోషే, మీన, రాజేశ్వరి, మద్దాల దేవి, రాములమ్మ,పార్వతి, చెరుకు చిన్నారి, సునీత, అలాగే అశ్వరావుపేట, అచ్యుతాపురం ,అనంతారం, గాండ్లగూడెం, పేరాయి గూడెం నెహ్రూ నగర్ నుండి అనేక భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు జగ్గారెడ్డి సాయం

మేకార్తీ దినపత్రిక జనవరి 02
సంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన ఐదుగురు క్యాన్సర్ బాధితులకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కార్పొరేషన్ ఛైర్ పర్సన్ నిర్మల రెడ్డి అండగా నిలిచారు. గురువారం సంగారెడ్డిలో బాధితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. బాధితులు జగ్గారెడ్డి దంపతులకు క ృతజ్ఞతలు తెలిపారు



## పరమేశ్వరుని సాయిబాబా ను దర్శించుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి- సున్నం సత్యనారాయణ దంపతులు

మేకార్తీ దినపత్రిక జనవరి 02
అశ్వారావుపేట మండల కేంద్రం కోనేరు బజారులో శ్రీ అన్నపూర? సమేత విశ్వేశ్వర స్వామి శివాలయంలో శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి , తదనంతరం శ్రీ జ్ఞాన సాయిబాబా వారి మందిరంలో సాయిబాబా షిరిడి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి,-సున్నం సత్యనారాయణ దంపతులు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శివుడు, సాయిబాబా దయతో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు , రాష్ట్ర మరియు దేశం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో , రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు వచ్చేలాగా , నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేలాగా ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు తీసుకురావాలని కోరుకుంటూ.. అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## కారు ఆటోలను బైక్ను ఢీ కొట్టిన సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు

– ఇద్దరి పరిస్థితి విషమం



మేకార్తీ దినపత్రిక జనవరి 02
పరకాల నుండి హనుమకొండ వైపు వెళ్తున్న కారు,పరకాల వైపు వస్తున్న ఆటోలు కొత్తగట్టు క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా ఢీకొట్టడంతో ఆటో పోయి బైక్ను ఢీకొన్న సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పరకాల నుంచి హనుమకొండ వైపు వస్తున్న AG09C 9909 నెంబర్ గల కార్, హనుమకొండ నుంచి పరకాల వైపు వస్తున్న ఆటోలు ఆత్మకూరు మండలం కొత్తగట్టు సమీపంలో నీ కోళ్ల ఫారం వద్ద కారు ఆటోను ఢీకొట్టడంతో అతివేగంగా ఆటో బైక్ ను ఢీ కొట్టింది. అలాగే కారు మరో ఆటోను ఢీకొట్టడంతో గాల్లోకి ఎగిరిపడ్డార నీ తెలిపారు. తీవ్ర గాయాలైన వారిని వరంగల్ ఎంజిఎం ఆస్పత్రికి తరలించారు. బాలికతో పాటు మరొక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని తీవ్రంగా గాయపడ్డ సిలువేరు ప్రసంగి ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన వ్యక్తి, కురుసపెల్లి పరమేశ్వ లు అనుమకొండ కొత్త బస్టాండ్ సమీపానికి చెందినవారు. శరణ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యుల సూచన మేరకు హైదరాబాదులోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన సంవత్సర సందరరేగా కేటీఆర్‌కు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు



మేకార్తీ దినపత్రిక జనవరి 02
నూతన సంవత్సరం ఆరంభాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఆయనకు పుష్పగుఛరే అందించి, శాలువాతో సత్కరించి హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం కావాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలాగే నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు శాంతి, సుభిక్షం, అభివ ృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

